

పన్ను వసూలుపై ప్రత్యేక దృష్టి : కమిషనర్

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

లోక్ అదాలత్ నోటీసులు అందుకుని, బకాయిలు చెల్లించని గృహాల కొళాయి కనెక్షన్లను తొలగించాలని నగర కమిషనర్ నందన్ ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఇంజినీరింగ్ రెవెన్యూ సిబ్బందితో వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహిం చారు. నగరపాలక సంస్థకు సంబంధించి కొళాయి పన్ను డిమాండ్ రూ.41 కోట్లకు గాను ఇప్పటివరకు కేవలం రూ.5 కోట్లు మాత్రమే వసూళ్లు చేశారని, ఇంకా రూ.36 కోట్లు కొళాయి బకాయిలు ఉన్నాయని కమిషనర్ తెలిపారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు ఉన్నారు.

ట్రాఫిక్ సమస్య జఠిలం..

నెల్లూరు.. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన నగరాల్లో ఒకటిగా ఉంది.. ఇక్కడ కృష్ణపట్నం పోర్టు.. పారిశ్రామిక ప్రాంతాలు ఉన్న నేపథ్యంలో ఉపాధి నిమిత్తం పొరుగు జిల్లాలు ప్రజలు వలస వస్తుంటారు. దీంతో నగర జనాభా పెరిగింది. పరిగిన జనాభాకు తగ్గట్లుగా రోడ్ల విస్తరణ జరగలేదు.. దీంతో నిత్యం ట్రాఫిక్ దిగ్బంధనంలో జనం ఇబ్బందులు పడుతున్నారు. పైగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనుల నిమిత్తం రోడ్లను ఒక ఒపు బ్లాక్ చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలమైంది.. నిత్యం వివిధ పనులు, ఉపాధి, ఉద్యోగాలకు వెళ్లే వారు ఉదయం.. సాయంత్రం వేళల్లో ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూడాలని నగర ప్రజలు కోరుతున్నారు.

- రోడ్లపై వాహనాలు నిలిపివేత
- ట్రాఫిక్ నిర్వహణపై ఉదాసీనత
- ప్రజలకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగర ప్రజలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నారు.కార్పొరేషన్ పరిధిలో 54 డివిజన్లలో సుమారు 10 లక్షల మందికిపైగా జనాభా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు వారి పిల్లలను చదివించుకునేందుకు, ఉపాధి కోసం, ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించేందుకు వచ్చే జనాలతో వాహనాల సంఖ్య గణనీయంగా పెరిగింది. నగరంలో ఆటోల సంఖ్య 25 వేలకు పైగా ఉంటాయని అంచనా. వాహనాల సంఖ్యకు అనుగుణంగా రహదారుల విస్తీరణం పెంచేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. రోడ్లపైనే కొందరు వ్యక్తులు వ్యాపారాలు చేస్తుండటంతో రోడ్లు కుచించుకుని పోతున్నాయి. ఫలితంగా నగరలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.

అస్తవ్యస్తంగా ట్రాఫిక్ నిర్వహణ

నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు సిగ్నలింగ్ వ్యవస్థ లేని కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ముఖ్యంగా అయ్యప్పగుడి సెంటర్, బొల్లినేని సూపర్ స్పెషాలిటీ వైద్యశాల సెంటర్‌లో, ఆర్‌టిసి బస్టాండ్, జిల్లా కోర్టు , విఆర్‌సి సెంటర్, పొగతోట ప్రాంతం, గాంధీబొమ్మ, ములుమూడి బస్టాండ్ సెంటర్, ఆత్మకూరు బస్టాండ్ , రైల్వే స్టేషన్ ప్రాంతం , పూలే దంపతుల విగ్రహం సెంటర్, ముత్తుకూరు గేట్ సెంటర్, విజయమహల్ గేట్ సెంటర్, మినీ బైపాస్ రోడ్డు లోని పెట్రోల్ బంకు ప్రాంతం, మిలీనియం విద్యుత్తు సబ్‌స్టేషన్ ప్రాంతంలో రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు హైదరాబాదు, బెంగళూరు ప్రాంతాలకు వెళ్లే ప్రయివేట్ బస్సులు నిలిపివేయడం వల్ల ఎర్పడుతున్న ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మంత్రులు, రాజకీయ నాయకులు ప్రయాణించే మార్గంలో ట్రాఫిక్ పోలీసులు హడావుడి చేస్తూంటారే తప్ప ట్రిఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా ట్రాఫిక్ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుంటారు. తెల్లవారుజామున మద్రాసు బస్టాండ్ ప్రాంతంలో కూం గాయలు, పండ్లు వ్యాపారం చేసేవారుతమ వాహనాలు, బండ్లు రోడ్డుమీద పెట్టి లోడింగ్, అన్‌లోడింగ్ చేయడంవల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఆత్మకూరు బస్టాండ్, ఆర్‌టిసి బస్టాండ్, మద్రాసు బస్టాండ్ ప్రాంతాలల్లో ట్రాఫిక్ జామ్ అవుతుంది. సర్వోదయ కళాశాల ప్రాంతంలోని రోడ్డుకు ఒక ప్రక్క ఆర్‌టిసి బస్టాండ్‌లోకి వెళ్లి ప్రయాణికులను దించాల్సిన బస్సులు సైతం రోడ్డమీదనే నిలిపివేయడం, మరోక ప్రక్క చెన్నయ్ కి వెళ్లే ప్రయివేట్ బస్సులు నిలివేయడం కారణంగా ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినిత్యం విజయమహల్ గేట్ సెంటర్ ప్రాంతంలో వైద్యశాలలకు వచ్చే ప్రజల తాకిడి ఎక్కువగా ఉంటోంది. దీంతో అక్కడ ట్రాఫిక్ సమస్య ఉంది. ప్రస్తుతం రామలింగాపురం అండర్ బ్రిడ్జి ప్రాంతంలో రహదారి నిర్మాణ పనులు నిర్వహిస్తున్న కారణంగా మినిబైపాస్ రోడ్డు ప్రాంతం నుంచి నగరంలోకి వెళ్లే వాహనాలు అన్నీ విజయమహల్ గేటు అండర్ బ్రిడ్జి వైపు ప్రయాణం చేయాల్సి వస్తుంది. దీని కారణంగా ట్రాఫిక్ సమస్య నెలకొంది.

నెల్లూరులో ట్రాఫిక్ దిగ్బంధనంలో వాహనాలు

ఆత్మకూరు బస్టాండ్ వద్ద..

ఆత్మకూరు బస్టాండ్‌కు ప్రయాణికులు వెళ్ళాలన్నా, బస్టాండ్‌లోపల నుంచి ప్రయాణికులను ఎక్కించుకొన్న బస్సులు వారి గమ్య స్థానాలకు చేర్చేందుకు బయటకు వెళ్లేందుకు అవకాశం లేకుండా ఆటోలు అడ్డదిడ్డంగా నిలిపివేయడం ప్రతినిత్యం దర్శనమిస్తుంది. ప్రక్కనే ఉన్న పూల మార్కెట్‌కు పూలు కొనేందుకు వచ్చే వారి వాహనాలు (ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలు) రోడ్డుమీద నిలిపివేయడం వల్ల ఆత్మకూరు బస్టాం డ్‌లోకి వెళ్లాల్సిన బస్సులు రోడ్డుమీద నిలిచిపోతుంటాయి.

మినిబైపాస్ రోడ్డులో..

మినీ బైపాస్ రోడ్డులో టిడిపి జిల్లా కార్యాలయం ప్రాంతం నుంచి కొండాయపాళెం గేటు ప్రాంతం వరకు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. గతంలో మిని బైపాస్ రోడ్డులో ప్రయాణం శ్రేయస్కరంగా ఉండేది.జనాభా పెరగడం, వ్యాపార సంస్థలు విరివిగా వెలవడం వల్ల ఈ రహదారిలోనూ తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. కొండాయపాళెం గేటు ప్రాంతం వరకు బంగారు అభరణాల మాల్స్, వస్త్ర దుకాణాలు, రోడ్డు మీద వాహనాలల్లో టిఫిన్ సెంటర్లు, బిర్యాని సెంటర్లు ఇలా రకరకాల వ్యాపారాలు చేస్తుండంతో భోజన ప్రియుల వాహనాలు రోడ్డుమీద అడ్డదిడ్డంగా నిలిపివేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో నగర ప్రజలను ట్రాఫిక్ చిక్కుల నుంచి కాపాడేందుకు సంబంధిత పోలీసులు కసర్తు చేస్తున్నారు. తాతాగా సిగ్నలింగ్ వ్యవస్థను పునరుద్దరిం చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అప్పుడైనా ట్రాఫిక్ సమస్య తీరుతుందేమో చూడాలి. రోడ్లు విస్తరణ చేయకుండా సిగ్నలింగ్ వ్యవస్థ వల్ల ఆశించిన మేరకు ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దొరకదని నగర ప్రజలు భావిస్తున్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఓటరు జాబితా నవీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు :ఓటరు జాబితా నవీకరణ పారదర్శకంగా చేపట్టనున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6 లను త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. ఫారం 6 లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగిం చేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగా వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయ్ కుమార్, టిడిపి - రసూల్, వైసిపి - వెంకట శేషయ్య, కాంగ్రెస్ - బాల సుధాకర్ , బీఎస్పీ - శ్రీరామ్ హాజరయ్యారు.

మరమ్మతులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ కార్యాలయంలోని 4 అంతస్తులలో అన్ని విభాగాలను తనిఖీ చేశారు. వివిధ విభాగాలలో జరుగుతున్న విధులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని గదులకు అవసరమైన మేరకు మరమ్మతు పనులను చేపట్టాలని, విద్యుత్ , ఫ్యాన్లు తదితర సామాగ్రి అవసరమైన మేరకు రిపేర్లు చేయించాలని సూచించారు.

కొండాయపాళెం గేటు సెంటర్‌లో

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 21 వ డివిజన్ పరిధిలోని కొండాయ పాలెం రైల్వే గేటు వద్ద బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ 20,21 వ డివిజన్ సిపిఎం శాఖల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కొండాయ పాళెం గేటు ప్రాంతంలో గురువారం ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న అవసరాల దష్ట్యా కొండాయ పాలెం రైల్వే గేటు వద్ద బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో తక్షణం బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత ప్రజల అవసరాల ను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం రూరల్ కమిటీ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ ఆ ప్రాంతంలో చాలా మంది భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు, వివిధ వత్తులు చేసుకునే పేదవారు ఆ గేటు నుంచి ప్రయాణం చేస్తున్నారన్నారు. రైల్వే గేటు వేయడం వల్ల ఎక్కువ సమయం గేటు వద్ద వాహన దారులు, స్థానిక ప్రజలు వేచి చూడాల్సిన పరిస్థితి ఉందన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి బాక్స్ టైప్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. ఇంకా సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కె పెంచల నరసయ్య, సీపీఎం రూరల్ కమిటీ సభ్యులు పోతురాజు శ్రీనివాసులు మాట్లాడార. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఎం సుధాకర్, సి ఐ టి యు నాయకులు వై రంగయ్య,25 వ డివిజన్ శాఖ కార్యదర్శి కష్ణమూర్తి,20 వ డివిజన్ శాఖ కార్యదర్శి ఎన్ రమణయ్య, 21 వ డివిజన్ సిపిఎం శాఖల కార్యద ర్శులు సి ఎచ్ రత్నం, అల్లూరు శ్రీనివాసులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు

బీడి వర్కర్స్ యూనియన్

కన్వీనింగ్ కమిటీ కన్వీనర్‌గా షబ్బీర్

ప్రజాశక్తి-నెల్లూరు :బీడి వర్కర్స్ యూనియన్ రూరల్ కన్వినింగ్ కమిటీ కన్వీనర్‌గా షేక్ షబ్బీర్ ఎన్నికయ్యారు. గురువారం వేదాయపాళెం ప్రాంతంలోని సిపిఎం రూరల్ కార్యాలయంలో మన్సూర్ భవన్‌లో సిఐటియు బీడీ వర్కర్స్ యూనియన్ రూరల్ కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి షేక్ షబ్బీర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ హాజరైయ్యారు. ఆయన మాట్లాడూతూ బీడీ వర్కర్స్ తమ సమస్యల పరిష్కారానికి చేసే పోరాటాలకు,నిర్వహించే ఉద్యమాలకు సిఐటియు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. అనంతరం రూరల్ కన్వినింగ్ కమిటీ ఐదు మందితో ఏర్పాటు చేశారు. కన్వినింగ్ కమిటీ కన్వీనర్ గా షేక్ షబ్బీర్ ని ఏకగ్రీవంగా సమావేశంలో పాల్గొన్న సభ్యులు ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న వేలం నిర్వహణాధికారి కిరణ్

పొగాకు రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు 26 పొగాకు వేలం కేంద్రంలో పొగాకు పంట నియంత్రణ, పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. పొగాకు బోర్డు 26 వేలం నిర్వహణ అధికారి ఎం.కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయంగా వాతావరణ పరిస్థితులు కారణంగా పొగాకు పండించే బ్రెజిల్ , చైనా, జింబాంబ్వే మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉందన్నారు. కావున ఈ సంవత్సరం పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉంటాయనే విషయాన్ని రైతులు గుర్తించాలన్నారు. అందువల్ల రైతులు ఎవ్వరూ కూడా అధిక ధరలకు బ్యారన్ లను, పొలాలను కౌలుకి తీసుకొని పొగాకు పంటను సాగు చేసి నష్టపోవద్దని సూచించారు. పొగాకు పంట ధరలు అంత ఆశాజనకంగా ఉండకపోవచ్చన్నారు. మంచి గ్రేడు పొగాకు పండకపోతే అయితే రైతులు మరింత ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పండించాలన్నారు. పొగాకు బోర్డు క్షేత్ర స్థాయి అధికారి అశోక్ రాజ్ గారు, ఐటీసీ కంపనీ ప్రతినిధి శ్రీ చంద్రశేఖర్, జిపిఐ కంపెనీ ప్రతినిధి షేక్.రబ్బానీ ఉన్నారు.

రాక్ ఫాస్ఫేట్ రవాణా ప్రారంభం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఆదాని కష్ణపట్నం పోర్టు ద్వారా తొలిసారిగా రాక్ పాస్పెట్ రవాణా చేపట్టినట్లు ఆ పోర్టు సిఇఒ జగదీష్ పటేల్ వెల్లడించారు. గురువారం ఆయన ఇక్కడ మాట్లాడారు. అదానీ పోర్ట్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ (ఎపిఎస్ ఈజెడ్) అదానీ కష్ణప ట్నం పోర్ట్ లిమిటెడ్ (ఎకెపిఎల్) సెప్టెంబర్‌లో రెండు ముఖ్యమైన కార్యాచరణ మైలురాళ్లను నెలకొ ల్పిందన్నారు. ఈ పోర్టు కేంద్రీకత ఓడరేవుల లో ఒకటిగా తన స్థానాన్ని బలోపే తం చేసుకుందని ఆయన తెలిపారు. జె.ఎస్.డబ్ల్యూ స్టీల్ కో సం 1,84,649 మెట్రిక్ టన్నుల ది గుమతి చేసుకున్న ఇ నుప ఖనిజా న్ని మోసుకెళ్తున్న ఎంవి యూరిబియా నౌ క బెర్త్ నెం. 5 వద్ద 22 సెప్టెం బర్ 2025 న 24 గంటల్లో 61,500 మెట్రిక్ టన్నుల అత్యధిక డిశ్చార్జ్ రే టును సాధించిందన్నారు. ఈ విజయం వివిధ విభాగాల స మన్వయం, అంకితభావం జ ట్టు కషి వల్ల సాధించామని ఆయన తెలిపారు.

ఎంపిడిఒకు వినతి

ప్రజాశక్తి -గుడ్లూరు :కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికులను వీధులపాలు చేసిందని సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు విమర్శించారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ నుంచి అంగన్‌వాడీలను మినహాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ విడుదల చేసిందని, ఆ జిఒను వెంటనే అమలు చేసి పింఛన్ల పంపిణీ నుంచి అంగన్ వాడీలను మినహాయించాలని కోరుతూ గురువారంఎంపిడిఒ వై వెంకటేశ్వరరావుకు గురువారం వినతి పత్రం అందజేశారు.మండల సిఐటియు నాయకులు కొట్టే వెంకయ్య అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్లు అమరా గీత కే రమాదేవి ధనలక్ష్మి ఇస్తిరమ్మ సుబ్బులు,కొమరగిరి సునీత కార్యేటి రజిని జ్యోతి పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

స్మార్ట్ కార్డుల పంపిణీ అస్తవ్యస్తం

ఐద్వా ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

కూటమి ప్రభుత్వం రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డుల పంపిణీ అస్తవ్యస్తంగా సాగుతుంని, రేషన్ సరుకులు పంపిణీ చేయడంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ఐద్వా తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టాయి. గురువారం ఐద్వా నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బి మాట్లాడుతూ స్మార్ట్ కార్డుల కోసం ప్రజలు సచివాలయం వద్దకు వెళ్తే రేషన్ షాపు డీలర్ పంపిణీ చేస్తారని సమాధానం ఇస్తున్నారన్నారు. సచివాలయ సిబ్బంది సూచనల మేరకు రేషన్ షాపుల వద్దకు ప్రజలు వెళ్తే డీలర్ స్మార్ట్ కార్డులు సచివాలయ సిబ్బంది, విఆర్‌ఓ సమక్షంలో పంపిణీ చేస్తున్నారంటూ ఒకరిపై మరొకరు చెప్పుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రేషన్ షాపుల్లో సరకులు ప్రతి నెల15వ తేది వరకు పంపిణీ చేస్తారంటూ పత్రికలకు ప్రకటనలు చేస్తున్నారని, ఆచరణ మాత్రం సాధ్యం కావడం లేదన్నారు. 11 డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్లో, టిడ్కో గహాలలో కొత్త రేషన్ షాపులు ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై జిల్లా అధికారులు స్పందించి పరిష్కారం చూపించకపోతే మహిళలందరిని కలుపుకోని ఆందోళన తీవ్ర తరం చేస్తామన్నారు. ఐద్వా నగర కార్యదర్శి కత్తి పద్మ,నగర అధ్యక్షురాలు ఎన్.వి.సుబ్బమ్మ. నగర కమిటి సభ్యులు ఎన్.ఆదిలక్ష్మి,పి.సంపూర్ణ, ఎం.భార్గవి, షేక్ రెహనూమా పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

స్వచ్ఛ భారత్ ప్రతిఒక్కరి సంకల్పంగా మారాలనికలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. గురువారం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, మున్సిపల్ కమిషనర్ నందన్, కార్పొరేషన్ ఉద్యోగులు, సచివాలయాల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని పరిసరాలను శు భ్రం చేశారు. దర్గా ప్రాంగణమంతా కలియతిరుగుతూ చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను శు భ్రం చేసిన కలెక్టర్ ప్రతిఒక్కరిలో స్వచ్ఛభారత్ స్ఫూర్తి నింపారు. స్వర్ణాల చెరువు ప్రాంతంలో చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారంలో ఒకరోజు ఒక గంటసేపు మన పరిసరాలను ప్రతిఒక్కరూ శుభ్రం చేసుకోవడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కనకాద్రి ఉన్నారు.

నెల్లూరు కార్పొరేషన్ :ప్రధానమంత్రి నరేంద్ర మోడి పిలుపుమేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" కార్యక్రమాన్ని నిర్వహించామని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు.కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతత్వంలో బారాషహీద్ దర్గా ప్రాంగణంలో స్వచ్ఛతహి సేవ 2025 లో భాగంగా పరిసరాల పరిశుభ్రతను చేపట్టారు.నెల్లూరు నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అధికారులు, ఎన్.సి.సి క్యాడెట్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగ యువతకు కొత్త భవిష్యత్తు వైపు మార్గం సుగమం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెగా డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవాడ సచివాలయంలో గురువారం నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ విజేతలకు స్వయంగా నియామక పత్రాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు. ఎంఎల్‌ఏ ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర మంత్రులు సహచర శాసనసభ్యులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం కందుకూరు నియోజకవర్గానికి చెందిన డీఎస్సీ విజేతలకు నియామక పత్రాలను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.నియామక పత్రాలు అందుకున్న విజేతలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సందర్భంగా ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుకి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి,కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.



వైభవంగా శరన్నవరాత్రులు

ప్రజాశక్తి-కందుకూరు :ఒకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. నాలుగో రోజు భక్తులకు కాత్యాయనీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ఉదయం పంచామత అభిషేకం, కుంకుమ పూజ అష్టోత్తరం, సాయంత్రం పల్లకి సేవ నిర్వహిం చారు. అమ్మవారిని కన్నుల పండుగ అలంకరించారు.డబ్బుగొట్టు మల్లి కార్జునరావు, అత్తంటి వసంతరావు, కాపులూరి మురార్జీ, పెరుగు ప్రసాద్, అప్పనబోయిన రాజేష్ ఉభయ దాతలుగా వ్యవహరిం చారు. ఆలయ ఇఒ కార్తీక్, భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకి ఎంపికైన ప్రకాశం విద్యార్థులు

'ప్రకాశం'లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-కందుకూరు

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో యశస్వి గ్రూప్స్ సహకారంతో నిర్వహించిన మెగా ఆన్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ డ్రైవ్ ఘన విజయాన్ని సాధించింది. ఈ డ్రైవ్‌లో అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొని అర్హత సాధించిన విద్యార్థులను ఎంపిక చేసుకున్నాయి.కాటర్‌పిల్లర్ 6 మంది, జీకేఎన్ డ్రైవ్‌లైన్ 15 మంది, డెల్ఫి టీవీఎస్ టెక్నాలజీస్41 మంది, ఎండ్యూరెన్స్ టెక్నాలజీస్33 మంది, జెడ్‌ఎఫ్ రానే 15 మంది. మొత్తం 110 మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను పొందడం విశేషం.కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ తెలిపారు, "మా విద్యార్థులు కషి, పట్టుదల, విశ్వసనీయతతో ముందున్నారు. ఇతర కళాశాలలతో పోల్చితే, మా విద్యార్థులు ప్రాక్టికల్ శిక్షణ, పరిశ్రమ అనుసరించిన ప్రోగ్రామ్స్, మరియు సమర్థవంతమైన ప్లేస్‌మెంట్ మార్గదర్శకత్వం వల్ల పూర్తి సిద్ధంగా ఉంటారు. ఈ ప్రత్యేకతే వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీల్లో ముందుకు తీసుకువెళ్ళింది. రాబోయే రోజుల్లో మరింత ఎత్తుకు ఎదగాలని కోరుకుంటున్నాను" అని అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్, తమ విద్యార్థులు ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణం. నాణ్యమైన సాంకేతిక విద్య, పరిశ్రమ ఆధారిత శిక్షణ, ప్రత్యేక విద్యా మానిటరింగ్ వల్లే ఈ ఫలితం సాధ్యమైందని" అన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రతిపక్షాలను బెదిరించడం సిగ్గుచేటు : వైసిపి

ప్రజాశక్తి-కందుకూరు :

విమర్శలను తట్టుకోలేని అధికార టిడిపి నాయకులు ప్రతిపక్ష నాయకులను టార్గెట్ చేస్తూ ప్రెస్‌మీట్ పెట్టి బెదిరిపు ధోరణిలో మాట్లాడుటం రెడ్ బుక్ రాజ్యాంగమా అని వైసిపి నేతలు పేర్కొన్నారు. కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు నీతులు వల్లిస్తుంటే నవ్వు వస్తుందన్నారు. గురువారం ఇక్కడ వైసిపి నాయకులు విలేకర్లతో మాట్లాడారు. టిడిపి నాయకులు మాజీ మంత్రి కాకాణి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను విమర్శించే స్థాయి కందుకూరు టిడిపి నేతలకు లేదన్నారు. టిడిపి నేతలు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు. టిడిపి నేతలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయాలని, రెడ్‌బుక్ రాజ్యాంగం కాదని హితవు పలికారు. తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, రావులకొల్లు బ్రహ్మానందం, షేక్ రఫీ, ఈదర రమేష్, నన్నెం పోతురాజు, నోటి వెంకటేశ్వర రెడ్డి, పులి రమేషు, చీమల రాజా, మద్దసాని నవీన్ కష్ణ, పువ్వాడి రమణయ్య, గ్యార మనోహర్, తల్లపునేని గోపి, ఉచ్చులూరి రవీంద్ర, ఎరమాల నాగభూషణం తాటికొండ వెంకట్రావు, కాట్రగడ్డ వెంకట్రావు, జగన్, దేవరకొండ ఆదిలక్ష్మి, కానాగుల ప్రసాదు, షేక్ రహీం, నగల్ల నారయ్య, బద్దిపూడి జయరామ్, దస్తగిరి బాషా ఉన్నారు.

అక్రమ కేసులు సరికావు..

ప్రజాశక్తి-కావలి : ఎం.ఎల్.ఎ. చేతనైతే కావలి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయాలని, అంతే కాకతప్పితే తప్పుడు కేసులు అక్రమ కేసులు బనాయించడం సరికాదని కావలి వైసిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం ఆయన బెయిల్ తీసుకొచ్చే సందర్భంగా రుద్రకోట పాలిటెక్నిక్ కాలేజ్ వద్ద వందలాదిగా వైసిపి కార్యకర్తలు ఎదురు వెళ్లి స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. అక్కడినుంచి ముసునూరులోని తన నివాసానికి చేరుకొని, విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ కావలి ఎం.ఎల్.ఎ. తనపై అక్రమ కేసు పెట్టి, ఏ విధంగా ఇబ్బంది పెట్టి పెట్టారో చెప్పి, ఈ మధ్యన వైసిపి సోషల్ మీడియాలో సేవేందర్ రెడ్డి అనే ఒక వ్యక్తిని అక్రమంగా వైసిపి సోషల్ మీడియాలో పోస్టింగ్ ఉన్నాయని అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేశారన్నారు. హైకోర్టు దానిని తీవ్రంగా పరిగణించి పోలీసువారిని హెచ్చరించడంపై ఎట్టకేలకు అతన్ని బయటకు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇటువంటి పాలన చేస్తున్న తెలుగుదేశం పార్టీ అక్రమ కేసులను ప్రోత్సహించడం, విపక్ష వారి సొంత పార్టీ వారిపై ఇటువంటి పెట్టిన కేసులు బనాయించి అందరూ ఆశ్చర్యపోయేలా సొంతపార్టీ వారిని ఇబ్బంది పెట్టిన సందర్భాలు ప్రతిరోజు మనం చూస్తున్నామన్నారు. సమావేశంలో కావలి రూరల్ బోగోలు దగదర్తి అల్లూరు మండలాల నుండి గ్రామ నుండి వివిధ గ్రామాలనుండి పెద్దసంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

మాగుంట పార్వతమ్మకు నివాళులు

ప్రజాశక్తి-కావలి : మాజీ ఎంపిఎల్, మాజీ ఎంపి మాగుంట పార్వతమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం కావలి టిడిపి కార్యాలయంలో ఘనంగా సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిఎల్ కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని పార్వతమ్మ చిత్రపటానికి పుష్పాంజలులు ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు మాట్లాడుతూ మాగుంట కుటుంబం రాజకీయాలకు కొత్త దిశ చూపిన కుటుంబమన్నారు. రాజకీయాలు అంటే పదవులు కాదు, సేవ అనే భావనను ప్రజల్లో నాటిన అరుదైన వ్యక్తిత్వం మాగుంట కుటుంబానిదన్నారు. కావలి నియోజకవర్గ ప్రజల కోసం వారు చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, జ్యోతి బాబూరావు, కాటా భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఆర్ కళాశాలలో.. ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల వ్యవస్థాపకుడు మాగుంట పార్వతమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా కావలిలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో మాగుంట పార్వతమ్మకు గురువారం ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి టిడిపి కృషి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : పేదల అభ్యున్నతికి పాటుపడడమే పేదల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధినేత దొడ్డ మల్లికార్జున అన్నారు. గురువారం మండలంలోని కుడితిపాలెం గ్రామంలోని ఎస్‌టి కాలనీలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలకు స్లాబులు వేశారు. ఈ గృహ నిర్మాణాలను కుడితిపాలెం టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఆగిపోయిన ఇళ్ల నిర్మాణానికి రూ.3220 కోట్లు అదనపు సాయం కింద ఎపి ప్రభుత్వం మంజూరు చేయడం అభినందనీయమన్నారు. అందులో భాగంగా కుడితిపాలెం కాకర్లదిబ్బ గిరిజన కాలనీలో 7 ఇళ్లను తిరిగి పునఃప్రారంభించి వాటికి స్లాబులు వేసేందుకు తోడ్పడునందించిన స్థానిక ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కుడితిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు అప్పాని శ్రీనివాసులు, టిడిపి మండల కార్యదర్శి షైక్ ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు వీరారెడ్డి, జనరల్ సెక్రటరీ శేషురెడ్డి, సీనియర్ నాయకులు యల్లం శ్రీనివాసులు రెడ్డి, గ్రామ కార్యదర్శి వలుమూడి చెన్నయ్య, ఈరి ప్రవీణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చేతిబోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు బజార్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం పక్కన ఉన్న చేతిబోరు గత కొంతకాలంగా పనిచేయక పోవడంతో స్థానిక దుకాణదారులు, ప్రజలు నీళ్లకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో బోగోలు మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావుకు విషయం తెలపడంతో గురువారం సంబంధిత అధికారులతో మాట్లాడి దగ్గరుండి చేతి బోరు మరమ్మతులు చేయించారు. దుకాణదారులు, పాత బిట్రగుంట టిడిపి నాయకులు కుందుర్తి తిరుపతి కన్వీనర్ కృతజ్ఞతలు తెలిపారు.

'లోక్ కళ్యాణ్ మేళా'ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : కేంద్ర ప్రభుత్వం మెప్మా ఆధ్వర్యంలో అమలు చేస్తున్న లోక్ కళ్యాణ్ మేళా పథకాన్ని వీధి వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా ఎండి తేజ్ భారత్, పిడి లీలారాణి పిలుపునిచ్చారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం వీధి వ్యాపారస్తులకు 2.0 పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కమిషనర్ డి బాలకృష్ణ, ఐబి అంకయ్య, కెనరా బ్యాంక్ సిబ్బంది, ఆర్‌పిలు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఉద్యమానికి పార్వతమ్మ సహకారం

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో రెడ్‌క్రాస్ ఉద్యమం బలోపేతానికి మాగుంటపార్వతమ్మ అపూర్వమైన సహకారం అందించారని కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ పేర్కొన్నారు. గురువారం మాగుంట పార్వతమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా రెడ్‌క్రాస్ భవనంలో ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్‌చైర్మన్ కె హరినారప రెడ్డి, పాలక మండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మనోహర్, బెజవాడ ప్రసన్న కుమార్, కార్యదర్శి బియస్ ప్రసాద్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ గాదిరెడ్డి హరనాథ్, న్యాయవాది బెజవాడ అభిసాగర్, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మూడు ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ

ప్రజాశక్తి-కోవూరు : రైతుల పొలాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లపై గుర్తు తెలియని దొంగలు దృష్టి సారించారు. ఈ మేరకు బుధవారం రాత్రి కోవూరు మండలం లేగుంటపాడు పంచాయతీ పరిధిలోని పొలాల్లో ఉన్న మూడు ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తు తెలియని దొంగలు వైర్ కట్ చేసి ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులో ఉన్న రాగి తీగను అపహరించుకుపోయారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న ఇనమడుగు ట్రాన్స్కో ఎఇ రమేష్, విద్యుత్ సిబ్బంది కోవూరు పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. మొత్తం 3 ట్రాన్స్ ఫార్మర్లు అందులో ఒకటి 25 కెడబ్ల్యు, రెండు 16, కెడబ్ల్యు ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురైనట్లు ఈ మేరకు ఫిర్యాదులో పేర్కొన్నారు.

'డిబిఎస్'లో ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-కావలి : స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఇంజనీరింగ్ ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే అనేది కళాశాలలు, పాఠశాలల్లో నూతనంగా చేరిన విద్యార్థులను స్వాగతించడానికి, వారి ప్రతిభను ప్రదర్శించడానికి, కొత్త స్నేహితులను చేసుకోవడానికి, సంస్థలో ఒకరిగా భావించడానికి ఉద్దేశించిన ఒక కార్యక్రమం అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు, కళాశాల అడ్మిషన్స్ ఆఫీసర్ జి రమేష్ బాబు, డిప్లొమా ప్రిన్సిపాల్ ఆర్ వి రమణయ్య, కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి శివసాగర్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

యూరియా వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-కొడవలూరు : రైతులకు యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిణి విజయలక్ష్మి యల్లాయపాలెం గ్రామంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు అగ్రికల్చర్ సిబ్బందిపాల్గొన్నారు.

ఫార్మాసిస్టుల సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కోవూరు : ఆస్పత్రుల్లో ఫార్మాసిస్టులు చేస్తున్న సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ లీలావతి అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోవూరు. ఇనమడుగు ఆస్పత్రుల్లో ఫార్మాసిస్టుగా పనిచేస్తున్న నరసింహులు, పార్థసారథి, పెద్ద ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువా, మెమెంటో గిఫ్టుతో ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వంశీ, డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ మైనుద్దీన్, డాక్టర్ కౌషిక, డాక్టర్ గంగాధర్లు పలు సూచనలు చేశారు. అనంతరం ఫార్మాసిస్ట్ డే సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఫార్మాసిస్ట్ నరసింహులు, ఇనమడుగు పిహెచ్‌సి ఫార్మాసిస్ట్ పార్థసారథి, హెడ్‌నర్సు ప్రసూనలత, నర్సులు, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

'ఉపాధి'లో మౌలిక వసతులు కరువు

ప్రజాశక్తి-ముత్తుకూరు

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులు జరిగే ప్రాంతంలో కూలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన జరిగేలేదని ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యంగా ఉన్నారని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించింది. గురువారం మండల కేంద్రం గ్రామంలో భవనంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 4వ మహాసభను నిర్వహించారు. సభాధ్యక్షులుగా ఆసాది మల్లయ్య వ్యవహరించారు. ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జెండాను జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు ఆవిష్కరించారు. ఇప్పటివరకు పనిచేసి మండల కమిటీ అనుమతితో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు నక్కా రాధయ్య నివేదికను సమర్పించారు. మూడేళ్ల కాలంలో మరణించిన సిపిఎం నాయకులను గుర్తు చేసుకొని సంతాపం తెలియజేశారు. ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు పల్లపు జయరామయ్య డప్పు వాయించారు. అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడారు. పరిశ్రమల స్థాపనకు రైతుల నుంచి భూములు తీసుకొని అభివృద్ధి చేయకుండా బీడు పెట్టినారని ఆయన ఆరోపించారు. రైతులకు జీవన భృతి కల్పిస్తూ న్యాయం చేసి ఆ భూములను రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కూలీలకు చెల్లించాల్సిన వేతనాలు కూడా ఆలస్యం చేస్తున్నారన్నారు. రెండు లక్షల కోట్ల అవసరం కాగా అరకొరగా నిధులు ఖర్చు పెడుతున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం నిర్వహణ విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నాయన్నారు. భూమిని ఆధారంగా చేసుకుని బతుకుతున్న కూలీలకు భూమి లేదని పోతుందని పారిశ్రామిక వేత్తలకు మాత్రం భూములు ఇస్తున్నారని ఆరోపించారు. వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఐదో తేదీన యల్లాయపాలెం గ్రామంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడారు. ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన చట్టం తీసుకురావాలన్నారు. ఈ పథకంలో పని చేస్తూ 60 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో దిన కూలి రూ.600 ఇవ్వాలన్నారు. పనిచేసే ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు లేకుండా ఉన్నాయని కనీసం ప్రథమ చికిత్స కూడా లేకుండా ఉంటున్నారు. అర్హులైన పేద పేదవారికి మిగులు భూములను పంచాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కోరారు. ఉపాధి హామీ పథకంలో కూలీలు నాలుగు గంటల పని చేయాలన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. బిజెపి ప్రభుత్వం కంటే గత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని సక్రమంగా నడిపించిందన్నారు. అనంతరం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా దువ్వలు ఏడుకొండలు, కార్యదర్శిగా నక్క శ్యామ్ ప్రసాద్‌లు ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా కసిది మల్లమ్మ, నక్క రాధయ్య, పెద్దపతి వెంకయ్య, ఎస్.కె ఇమాంషా, కోళ కట్ల యానాదమ్మ నెల్లూరు సుధాకర్, తిరిమలి శేషయ్య, కోటేశ్వరమ్మ, నాగరాజు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గడ్డం అంకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు బ్రహ్మదేవి మోహన్ రావు, గోడ మల్లి కొండయ్య, సిఐటియు నాయకులు నాగరాజు, వ్యవసాయ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన వ్యకాసం మండల కమిటీ

భూమి పత్రాలను ఆన్‌లైన్ చేయాలి

తహశీల్దారుతో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-ముత్తుకూరు

సీతారెడ్డి తోపు గ్రామస్తులకు గత ప్రభుత్వం ఇచ్చిన వ్యవసాయ భూమి మంజూరు పత్రాలను ఆన్‌లైన్ చేయాలంటూ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గురువారం మండల తహశీల్దార్ స్వప్నను రెవెన్యూ కార్యాలయంలో కలిశారు. జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ రాజు, జనరల్ సెక్రటరీ మంగళ పుల్లయ్య, మండల అధ్యక్షుడు దువ్వల ఏడుకొండలు, కార్యదర్శి నక్కా శ్యాంప్రసాద్, కమిటీ సభ్యులు నక్కా రాధయ్య, సిపిఎం మండల కార్యదర్శి గడ్డం అంకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ సభ్యులు జయరామయ్య, వ్యవసాయ కార్మికులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఈ విషయంపై సమగ్రంగా చర్చించింది. సాగుదారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య పైన తహశీల్దార్ చట్టపరమైన సమాధానం తెలిపారు. భూముల సంబంధించిన వ్యవసాయ భూమి మంజూరు పత్రాలు ప్రస్తుతానికి ఆన్‌లైన్ చేయలేమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌మెంట్ భూమి వెబ్‌సైట్ నవారు నిలిపివేయబడి ఉన్నాయన్నారు. అప్పట్లో ఇచ్చిన ఈ పత్రాలకు చట్టబద్ధత లేదన్నారు. ఈ పత్రాలు వివరాలను ఎఆర్‌ఓకి పంపి ధృవీకరణ తీసుకుంటామని వచ్చిన తర్వాత ఆన్‌లైన్ చేస్తామన్నారు. ఆర్‌డిఓ పరిధిలో ఉన్నటువంటి అప్పీల్ ఆర్డర్ పై దృష్టి పెడతామన్నారు. ప్రస్తుతానికి ఈ భూములు సాగు చేసుకుంటూ ఉండొచ్చని తహశీల్దార్ తెలిపారు. అదేవిధంగా పోలుబోటు పే పాజిల్, నాన్ షిఫ్టెన్ పాజిల్ గురించి కూడా వ్యవసాయ కార్మిక సంఘం చర్చించింది. జిల్లా కలెక్టర్ స్థాయిలో సమస్యకు పరిష్కారం ఉంటుందని తహశీల్దార్ నాయకులకు తెలియజేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మస్తాన్‌షా, వ్యవసాయ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మండలంలోని దామరమడుగు గ్రామంలోని గిరిజన కాలనీలో అంగన్‌వాడీ సెంటర్‌ను గురువారం తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించి అంగన్‌వాడీ సెంటర్లో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

పరామర్శిస్తున్న మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

మాజీ ఎంఎల్ఎ మేకపాటి పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండలం వెన్నవాడ మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు, వైసిపి సీనియర్ నాయకులు పర్వతరెడ్డి బలరామిరెడ్డి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. బలరామిరెడ్డి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. ఆయన కుమారుడు మధుసూధన్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మండలంలోని యర్రబల్లి గ్రామంలో ఇటీవల విజయవాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన వైసిపి నాయకులు ఉలవ వీరరాఘవులును మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పరామర్శించారు. చేతికి అందివచ్చిన కుమారుడు వినీల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయనవెంట వైసిపి నాయకులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : ప్రస్తుత సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు కావాలని కోవూరు ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రభుత్వాన్ని కోరారని, ఈ మేరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతిచ్చినట్లు జిల్లా వ్యవసాయాధికారిణి సత్య వాణి అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కడైతే వరిపంట ఉంటుందో ఆ రైతులు వారివారి సమీపంలోని రైతు సేవాకేంద్రంలో ధాన్యం అమ్ముకోవడానికి వీలు ఉంటుందన్నారు. అటువంటి వారికే షెడ్యూల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. జిల్లాలో ఐపిఎల్ యూరియా 2670 టన్నులు వస్తుందని, ఆ యూరియాను రైతులకు అందుబాటులో ఉండేందుకు డీలర్ల దగ్గర, రైతు సేవా కేంద్రాల దగ్గర ఉంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత, నర్సోజీరావు, మండల వ్యవసాయాధికారిణి రజని, తదితరులు ఉన్నారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు అందాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని, సామాజికవేత్త, న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య కోరారు. ఈ మేరకు గురువారం నెల్లూరు జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎల్ డిఎంఎస్ ఎం.శంకర్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. వినతి ఇచ్చిన వారిలో గుంజి నరేష్ ఉన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణ ఆపాలని వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణను వెంటనే నిలుపుదల చేయాలని, నూతనంగా నిర్మించబోయే ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి పద్ధతి ద్వారా కాకుండా ప్రభుత్వమే నిర్వహించాలని జన విజ్ఞాన వేదిక నాయకులు గురువారం ఆత్మకూరు ఆర్‌డిఒకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య కళాశాలలను పిపిపి పద్ధతి ద్వారా నిర్వహించడం అనేది చాలా ప్రమాదకరమైందన్నారు. దాని ద్వారా వైద్య విద్య పేద, మధ్య తరగతి విద్యార్థులకు అందని ద్రాక్షగా మారుతుందన్నారు. వైద్యరంగం వ్యాపార రంగంగా మారుతుందన్నారు. సేవాభావంతో నిర్వహించాల్సిన వైద్య వృత్తిని ప్రయివేట్ కళాశాలల్లో భారీ మొత్తంలో ఫీజులు చెల్లించి వైద్య విద్యను అభ్యసించే వైద్యులు సమాజ సేవ చేసేందుకు ముందుకొచ్చే అవకాశముండ దన్నారు. దాంతో పేద, మధ్య తరగతికి భారంగా ఉన్న వైద్యం మరింత భారమవతుందన్నారు. అంతేకాకుండా కళాశాలల్లో సీట్ల కేటాయింపులో అమలు చేయాల్సిన రిజర్వేషన్‌ను కూడా అమలు చేయలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో వైద్య విద్యను అభ్యసించిన సమయంలోనే పేద, మధ్య తరగతి కుటుంబాలకు అందని వైద్యం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటీకరణ చేసిన తరువాత పూర్తిగా అందదన్నారు. వైద్య విద్యను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో జెవివి జిల్లా కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున్, జెవివి నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ సంధాని, సాధిక్ హుస్సేన్, సంధాని, ముజీబ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న జెవివి నాయకులు

వారాహి సిల్క్స్ శుభారంభం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు సాంప్రదాయ వస్త్రాలకు, ఫ్యాషన్ వస్తువులకు పెట్టింది పేరు. వారాహి సిల్క్స్ తమ మూడవ షోరూంను గురువారం మినీ బైపాస్ రోడ్డు నెల్లూరు వద్ద అత్యంత వైభవంగా ప్రారంభించారు. వారాహి సిల్క్స్ ప్రచారకర్త బ్రాండ్ అంబాసిడర్ వ్యవహరిస్తున్న సినీనటి మీనాక్షి చౌదరి షోరూమును ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో వారాహి సిల్క్స్ మేనేజింగ్ డైరెక్టర్లు మణిదీప్ మేచూరి, డాక్టర్ స్పందన ముద్దుల, సినీనటి, ప్రముఖ యాంకర్ సుమ కనకాల పాల్గొన్నారు. వారాహి సిల్క్స్ నెల్లూరు షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్లు మణిదీప్ మేచూరి, డాక్టర్ స్పందన మాట్లాడుతూ తమ వారాహి సిల్క్స్ ప్రచారకర్త సినీనటి కుమారి మీనాక్షి చౌదరి షోరూంను ప్రారంభించడం, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. వారాహి సిల్క్స్ నెల్లూరు షోరూం ఖాతాదారులకు అత్యంత సౌకర్యంగా, షాపింగ్ చేయడంలో గొప్ప అనుభూతిని పొందే విధంగా సిసాలమైన భవనంలో ప్రారంభించామని రాబోయే దసరా దీపావళి, వివాహాది వేడుకలకు కావాల్సిన అన్నిరకాల సాంప్రదాయ, ఆధునికత మేళ మించిన విస్తృత శ్రేణి వస్త్రం సంపదను షోరూంలో అందుబాటులో ఉంచామని వారు తెలిపారు. అంతేకాక సాంప్రదాయ సమకాలిత, నైపుణ్యత కలబోసిన నేసిన వేలాది రకాల అద్భుతమైన చీరలకు ప్రత్యేక గమ్యస్థానం వారాహి సిల్క్స్ అని వారు పేర్కొన్నారు. సాంప్రదాయత నిండిన సౌందర్య వస్త్రాలకు తమ షోరూమ్ పెట్టింది పేరు అన్నారు. రూ.10వేల కొనుగోలు పైన 22 క్యారెట్స్ బంగారం నాణ్యం అందిస్తున్నామని, ఈ ఆఫర్ 5వ తేదీ వరకు ఉంటుందని తెలియజేశారు. నెల్లూరు పరిసర ప్రాంతాల ప్రజలు వారాహి సిల్క్స్‌ను ఆదరించాలని కోరుతున్నామన్నారు.

వారాహి సిల్క్స్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

బార్ వద్దని నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

బార్ వద్దని మహిళల నిరసన

ప్రజాశక్తి-కావలి

జనావాసాలు, సత్యనారాయణ స్వామి ఆలయం, విద్యాసంస్థలకు అతి సమీపంలో అక్రమంగా నిర్మిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్ నిర్మాణాన్ని తక్షణమే ఆపకపోతే, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ గురువారం పుల్లారెడ్డి నగర్ వాసులు, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున సత్యనారాయణ స్వామి ఆలయంలో సమావేశమై, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్‌డిఒ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్రమ నిర్మాణం ముందు నినాదాలు చేస్తూ నిరసించారు. కార్యక్రమంలో డాక్టర్ కల్పన, ఎం.పద్మ, నరసమ్మ, ఎం.కోటిరెడ్డి, సి.శారద, భాస్కర్‌రెడ్డి, హరి, శ్రీనివాసరావు, కుమార్, మోహన్, చంద్రశేఖర్, మురళి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

'గడ్డం' ఆధ్వర్యంలో ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండలం నువ్వూరుపాడు పంచాయతీ, అంబేద్కర్ కాలనీకి చెందిన సంఖ్యా ప్రసాద్ అనే యువకుడు నిన్న గుండెపోటుతో చనిపోయాడు. ఈ సందర్భంగా పాత జంగాలపల్లి గ్రామస్థుడు గడ్డం విజయ భాస్కర్ రెడ్డి గత మూడేళ్లుగా నువ్వూరుపాడు పంచాయితీలో మరణించిన వారికి అంత్యక్రియల నిమిత్తం తమ వంతుగా రూ.5వేలు తక్షణ ఆర్థిక సహాయాన్ని ఆనవాయితీగా అందజేస్తూ వచ్చారు. విజయ భాస్కర్ రెడ్డి అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన జ్ఞాపకార్థంగా వారి సోదరుడు గడ్డం శ్రీనివాసులు రెడ్డి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ సంఖ్యా ప్రసాద్ కుటుంబ సభ్యులకు రూ.5వేల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా చనిపోయిన వారి కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

CHANGE OF NAME

I, FARUKI ABDULMUZKAR (OLD NAME), S/o FARUKI JEELANI, R/o. 20/8/189, Ameen Nagar, SPSR Nellore - 524001, Nellore District. Andhra Pradesh. I Changed my name to **FARUKI ABDUL** Henceforth, I Will be known as **FARUKI ABDUL.**

'స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్'

ప్రజాశక్తి-జలదంకి

జలదంకిలో..

స్త్రీల ఆరోగ్యంతోనే సమాజ శ్రేయస్సు ముడిపడి ఉందని తెలుగుదేశం ఉదయగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షులు, మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పూనూరు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశుసంక్షేమ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన స్వస్థనారీ స్వస్థక్ పరివార్ అభియాన్ కార్యక్రమం గురువారం అన్నవరం సచివాలయంలో నిర్వహించారు. గట్టుపల్లి పిహెచ్‌సి పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి మాట్లాడారు. సచివాలయ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్‌ను పరిశీలించారు. ముఖ్యంగా మహిళలకు నోటి, గర్భాశయ కేన్సర్లకు సంబంధించిన స్క్రీనింగ్, బిపి, రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గుమ్మడి రమేష్, గట్టుపల్లి పిహెచ్‌సి వైద్యాధికారిని సయ్యద్ శ్రేష్ట అమ్రిన్, డాక్టర్ సురేష్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అశోక్ సార్ ఆధ్వర్యంలో గురువారం ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన స్త్రీబి శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ నాయకులు కర్నాటి రవీంద్రారెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆత్మకూరు ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఒ అధికారిని సునీలత మాట్లాడారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి మల్లెం కొండయ్య, హెల్త్ సూపర్‌వైజర్స్ ఆరోగ్య మేరీ, జలీల్ అహ్మద్, సుజాత ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్‌ఎంలు, ఆశ వాలంటరీస్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సమాజంలో స్త్రీలు ఆరోగ్యంగా ఎదిగి కుటుంబ వ్యవస్థను ఆరోగ్యంగా తీర్చిదిద్ది, అభివృద్ధి చెందాలని కావలి డివిజనల్ ఉప వైద్యాధికారి డాక్టర్ బిజిత పేర్కొన్నారు. వైకుంటపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో "స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమంపై గురువారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి, గర్భకోశ వ్యాధి నిపుణురాలు డాక్టర్ లక్ష్మి మాట్లాడారు. వైకుంఠపురం ఇన్‌ఛార్జి వైద్యాధికారి డాక్టర్ మేఘనాచౌదరి, వెంగళరావునగర్ అర్బన్ హెల్త్‌సెంటర్ వైద్యఅధికారి డాక్టర్ మహేష్ పాల్గొని గర్భిణులకు పరీక్షలు చేసి ఉచితంగా డాక్టర్ రామ్ సెంటర్ అందించిన టానికులు విటమిన్లను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ బి.వి. సుభాషిణి, మలేరియా శాఖ అధికారి లక్ష్మీనరసయ్య, టీబీ వ్యాధి నివారణ అధికారి ప్రసూన, సి.ఒ.లు చెన్నకేశవులు, ప్రసాద్, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, ఎఎన్‌ఎంలు గర్భిణులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా కావలి యడవల్లి గ్రామంలో మెగా వైద్య శిబిరం ఏలూరు మాల్యాద్రి నాయుడు గ్రామ సర్పంచి ముప్పూరి ధనమ్మ అధ్యక్షతన నిర్వహించారు. చిరమన వైద్యాధికారులు డాక్టర్ జ్యోతిరాణి డాక్టర్ నాగవినూత అంగనవాడి సూపర్వైజర్, ఎఎన్‌ఎంలు ఎం ఎల్ హెచ్ పి ఆశ వర్కర్లు మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం కొండ బిట్రగుంట గ్రామంలో గురువారం కోవూరుపల్లి ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ నిత్య ప్రశాంతి ఆధ్వర్యంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ నెల్లూరు పార్లమెంట్ రావి విజయ్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాక మహేష్ రెడ్డి, వాక శంకర్ రెడ్డి, రావి రంగయ్య, మహేష్, హెల్త్ సూపర్వైజర్ వసంత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సౌజన్య, కార్యదర్శి రాజగోపాల్, ఆరోగ్యసిబ్బంది, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని భీమవరం సచివాలయంలో గురువారం స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ అమరసింహారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు, పిల్లలు శ్రేయస్సు కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఈ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు జగన్.మోహన్, కృపావరం ఎంఎల్‌హెచ్‌పి నాగలక్ష్మి, ఎఎన్‌ఎం తనూజా, ఆశా కార్యకర్త కామాక్షమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నారాయణమ్మ, 104సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I SHAIK AKBEAR BASHA (Old Name), S/o SHAIK AMEER BASHA, D.No. 7/552, Esukadonka, Ranganayakulapeta, Nellore - 524001. SPSR Nellore District, Andhra Pradesh. I Changed my name to **SHAIK AKBAR BASHA** henceforth, I will be known as **SHAIK AKBAR BASHA.**

మహారాజశ్రీ ఒంగోలు 2 వఅదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

MVOP No : 113/2023

గంధం విజయకుమారి వగైరా ....పిటీషనర్లు

మరియు

కె.వెంకటేశ్వర్లు వగైరా ....రెస్పాండెంట్లు

To

R1) కె. వెంకటేశ్వర్లు
తండ్రి నారయ్య, వైకుంటపురం,
జాకిర్ హుస్సేన్ నగర్, నెల్లూరు.

మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచుండుట చేత కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయించులాగు తేది 07-10-2025కి వాయిదా వేసి యున్నారు కావున మీరు పై తేదీన ఉదయం గం 10:30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 07-10-2025

ఇట్లు
కొమ్మన బోయిన పిచ్చయ్య
అడ్వకేట్,ఒంగోలు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

IA No : 85/2025
IA No : 86/2025
IN
OS No : 77/2024

వేమూరి నాగేశ్వరరావు .... పిటిషనర్

మరియు

విజయలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్ ఇమ్మడిశెట్టి వెంకటరత్నం వగైరాలు ..... రెస్పాండెంట్స్

To

R8) ఇమ్మడిశెట్టి ఉమామహేశ్వరరావు
తండ్రి లేటు వెంకటరత్నం, ధనలక్ష్మి
మెసర్సు ఎంటర్ ప్రైజెస్ డోర్ నెంబర్ 16-184,
KV అగ్రహారం, ట్రంక్ రోడ్డు ,మూన్ ల్యాండ్,
అపార్ట్‌మెంట్ ఎదురు, శ్రీ పొట్టి శ్రీరాములు
నెల్లూరు జిల్లా.

పై నెంబరు రెండు పిటిషన్లలో 8వ రెస్పాండెంట్ అయిన మీకు గౌరవకోర్టు వారు సమన్లు పంపించిననూ మీకు ముట్టనందున పిటిషనర్ యొక్క అభ్యర్థన మేరకు కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా తెలియపరచమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. సదరు ఉత్తర్వు ప్రకారం మీరు తేది 08-10-2025న ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టు నందు స్వయంగా గాని మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 08-10-2025

ఇట్లు
శిరిగిరి సరళ
వాది తరపు అడ్వకేట్
ఒంగోలు